## ఏం పైపల్లె వైస్ సర్పంచ్‌గా జయచంద్ర ఏకగ్రీవం

- వైయస్సార్ పార్టీ అభ్యర్థి ఏకగ్రీవం




ఐరాల, సెప్టెంబర్ 4, మనం న్యూస్: మండలంలోని ఎం పైపల్లి పం చాయతీ వైస్ సర్పంచుగా జయచంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పంచాయతీ కేంద్రంలో ఆర్‌ఓ విశ్వనాధ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వైస్ సర్పంచ్ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ జ మున, స్థానిక వైస్ ఎంపీపీ రోజా ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జయచంద్ర పేరును ప్రతిపదించిన వారు చంద్ర శేఖర్ రెడ్డి, ఆమోదించినవారు కరీ ముల్లా, వార్డు సభ్యులు అన్న పూర్ణ, రమేష్,విజయ, విజయశాంతి, లక్ష్మి పలువురు పాల్గొన్నారు. నాయకులు మునస్వామి రెడ్డి, ఆదినారాయణ రె డ్డి, చంద్ర, సంతోష్, రాజారెడ్డి అధికారులు డీడీ ఓ ప్రమీల, ప్రసాద్ పాల్గొన్నారు.

## వినాయక సాగర్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

- కమిషనర్ హరిత ఐఏఎస్



తిరుపతి, సెప్టెంబర్ 4, మనం న్యూస్: ఈ నెల 7న ప్రారంభిస్తున్న వినాయకసాగర్‌ను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని తిరుపతి నగరపా లక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశాలు జారీ చేసారు. వినాయకసా గర్ వద్ద జరుగుతున్న పనులను సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ పరిశీలించారు. వినాయకసాగర్లో సుందరీకరణ లో భాగంగా జంతువుల బొమ్మలను ముఖ్యంగా అవి ఏ సైజ్లో వుంటె ఆ విధంగానే లైఫ్ సైజ్లో వుండేలా తెప్పించిన సింహం, ఏనుగు, ఎలుగు బం టు, జింక, గుర్రం, అడవి దున్న ప్రతిమలను పరిశీలిస్తూ సరైన ప్రదేశాల్లో వాటిని ఏర్పాటు చేయించాలన్నారు. నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా తీర్చిదిద్దుతున్న వినాయక సాగర్ మొదట్లో సందర్శకులను ఆకర్షించే వి.దంగా స్వాగత ఆర్చ్ వుండాలన్నారు. అదేవిధంగా పచ్చదనం పెంపు, వి ధ్యుత్ వెలుగుల ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరితగతిన పనులు పూర్తి చేసి వినాయక సాగరను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ముని సిపల్ డిఈ విజయకుమార్ రెడ్డికి, కాంట్రాక్టర్ రాజశేఖర్ కు తిరుపతి న గరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశాలు జారీ చేసారు.

## తిరుపతిలో బిజెపి ధర్నా



తిరుపతి, సెప్టెంబర్ 4, మనం న్యూస్: తిరుపతి లోని టిటిడి పరిపా లన భవనం వద్ద బిజెపి ధర్నా నిర్వహించారు.తిరుమల తిరుపతి దేవస్థా నం మాజీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక సంస్థలులో పాలకమండలి స మావేశంలో చేసిన తీర్మానం లను ఎందుకు శ్రీ వారి భక్తులకు మరియు ప్రజలకు తెలియచేయడం లేదు అని ప్రశ్నించారు. శ్రీ వారి ఖజానాను దారి మళ్లించకండి అని టిటిడి అటవీశాఖ లో జరుగుతున్న అవినీతి అక్ర మాలను అరికట్టాలని, టిటిడి నిధులను హిందూ ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలి అని డిమాండ్ చేశారు.పై కార్యక్రమం లో బిజె పి రాష్ట్ర కార్యదర్శి మరియు సత్యవేడు అసెంబ్లీ కన్వీనర్ ముని సుబ్రమ ణ్యం, బిజెపి మాజీ రాష్ట అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్, రాష్ట్ర బి.జెపి మీడియా రిలేషన్స్ ప్రతినిధి పొన్నగంటి భాస్కర్, మరియు బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు డాక్టర్ దగ్గు మాటి శ్రీహరి రావు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



కుప్పం, సెప్టెంబర్ 4, మనం న్యూస్: గుడుపల్లి మండలం కొడతన పల్లి పంచాయతీ ఆవులతిమ్మనపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వీరాభి మాని అయినటువంటి వెంకటేష్ మృతి చెందారు మట్టి ఖర్చులకు గాను 10 వేలు రూపాయలు అందచేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు మం డల అధ్యక్షులు బాబు నాయుడు, సమన్వయ కమిటీ కన్వీనర్ చంద్రశేఖ ర్ మాజీ జడ్పీటీసీ బెటప్ప, క్లస్టర్ ఇంచార్జ్ హేమంబర్ గౌడు యూనిట్ ఇంచార్జి రమేష్ సర్పంచ్ వెంకటేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళంకారిని రాష్ట్రకళగా ప్రకటించేందుకు కృషి

- టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి
- ఎస్వీ శిల్పకళాశాలలో ప్రారంభమైన మూడు రోజుల వర్క్‌షాప్





తిరుపతి(టీటీడీ),సెప్టెంబర్ 4, మనం న్యూస్: కళంకారిని రాష్ట్ర కళగా ప్రకటించేలా ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ని ఒప్పిస్తానని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్రెడ్డి చెప్పారు. ఎస్వీ సంప్రదాయ శిల్ప శిక్షణ సంస్థలో సంప్రదాయ ఆలయ శిల్పకళలు అనుబంధ అంశాలపై మూడు రోజుల వర్క్శాప్ సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఛైర్మన్ మాటాడుతూ శిల్పకళాశాలలో కళంకారి రెండేళ్ల సర్టిఫికెట్ కోర్సును నాలుగేళ్ల డిప్లొమా కోర్సుగా మార్చేందుకు బోర్డులో చర్చించి తగిన నిర్ణయం తీసు




కుంటామన్నారు. 30 వేల సంవత్సరాల క్రితమే శిల్పకళ ప్రారంభమైందని, కళల్లో శిల్పకళకు గొప్ప స్థానం ఉందని చెప్పారు. వేల సంవత్సరాల క్రితమే ఆలయాలు, ప్రార్థనా మందిరాల నుండి ఈ కళ ప్రారంభమైందన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశ చరిత్రకు శిల్పకళ ఆధారభూతమైందని వివరించారు. శిల్పకళ విద్యార్థుల నైపుణ్యం గొప్పదన్నారు. 17 సంవత్సరాల క్రితం ఈ కళాశాల పరిస్థితి చూసి సామూహిక మార్పులు చేశానన్నారు. ఈ కళాశాల విద్యార్థులతో అర అడుగు, ఒక అడుగు మేర శ్రీ వేంకటేశ్వరస్వామివారి ప్రతిమలు తయారు చేయించాలని గతంలో భావించానని చెప్పారు. స్వామివారు తనకు మళ్లీ అవకాశం ఇచ్చారని చెప్పారు. ఇలాంటి విగ్రహాలు ప్రతి ఇంట్లో ఉంచుకోవడం ద్వారా స్వామివారు తమతోనే ఉన్నారన్న భావన భక్తులకు కలుగుతుందని తెలిపారు. మూడు రోజుల వర్క్శాప్ ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాన్ని మరింత పెంచుకోవాలని, శిల్పకళాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. జేఈవో శ్రీమతి సదా భార్గవి మాట్లాడుతూ గతంలో ఛైర్మన్ కరుణాకర్రెడ్డి హయాంలోనే కళాశాలకు సొంత భవనం ఏర్పాటైందని చెప్పారు. వర్క్శాపులో పనిచేస్తున్న శిల్పులకు ధరలు పెంచారని చెప్పా రు. కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు లక్ష రూపాయల ప్రోత్సాహకాన్ని కరుణాకర రెడ్డి ఛైర్మన్ గా ఉన్నప్పుడే ప్రకటించారని తెలియజేశారు. అదే బాటలోనే ప్రస్తుతం పయనిస్తూ కళాశాలను ప్రగతిపథంలో నడిపిస్తున్నామని చెప్పారు. వర్క్శాప్లు నిర్వహించి విద్యార్థులకు శిల్పకళలోని మెళకువలపై అవగాహన కల్పించామని తెలిపారు. కళాశాల ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు 815 మంది విద్యార్థులను శిల్పులుగా తయారు చేసినట్టు తెలియజేశారు.శిల్పకళా ప్రదర్శన ప్రారంభం కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన శిల్పకళాప్రదర్శనను ఛైర్మన్ ప్రారంభించారు. ఇందులో ఆలయ నిర్మాణకళ, శిలా విగ్రహాలు, సుధా(సిమెంటు) విగ్రహాలు, కొయ్య విగ్రహాలు, లోహ విగ్రహాలు, సంప్రదాయ చిత్రకళ, సంప్రదాయ కళంకారి కళ, హస్తకళా ప్రదర్శనలు ఉన్నాయి. కుమారి పి.సాయిదేవిక నిరుపయోగమైన వస్తువులతో తయారుచేసిన వివిధ కళాకృతుల స్టాల్ను సందర్శకులు ఆసక్తిగా తిలకించారు. గాజుసీసాలు, మట్టికుండలు, జ్యూట్తో తయారుచేసిన గృహాలంకరణకు ఉపయోగపడే అనేక కళాకృతులు ఈ స్టాల్లో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు యానాదయ్య, విద్యాశాఖాధికారి డాక్టర్ భాస్కర్రెడ్డి, ప్రముఖ స్థపతి సంతానకృష్ణన్, శ్వేత డైరెక్టర్ శ్రీమతి ప్రశాంతి,కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు ప్రణాళికబద్ధంగా చదివి లక్ష్యాలను చేరుకోవాలి

- ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి సూచన

మదనపల్లి, సెప్టెంబర్ 4, మనం న్యూస్: విద్యార్థినులు ప్రణాళిక బద్ధంగా చదివి తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి సూచించారు. సోమవారం కళాశాల ప్రెషర్స్ డేని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా సీనియర్ విద్యార్థినులు,జూనియర్ విద్యార్థినులకు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి మంచి ఫలితాలు సాధించి కళాశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిపెట్టాలన్నారు.అదేవిధంగా సీనియర్ విద్యార్థినులు, జూనియర్ విద్యార్థినులకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. ఇకపోతే అధ్యాపకులు చెప్పే పాఠాలను చక్కగా అవగాహన చేసుకుని అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థినులు తమ అభిరుచి మేరకు కోర్సులను ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇందు



లో భాగంగా విద్యార్థినులు చేత ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆ కట్టుకున్నాయి. అనంతరం విద్యార్థినులకు మంచి విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకరాలు శివ పార్వతి దేవి, శ్రీదేవి, గంగయ్య, రమణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డెప్ప రెడ్డి మరి యు వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్‌లో చాటింగ్ చేస్తూ ఉప ప్రధాన అర్చకుడి వికృత పూజలు...!

కాణిపాకం, సెప్టెంబర్ 4, మనం న్యూస్ : కాణిపాక దేవస్థానం లో భద్ర తా కారణాల దృష్ట్యా సెల్ ఫోన్ లను పూర్తిగా నిషేధించారు. ఆలయ సిబ్బంది, అర్చకులు సెల్ ఫోన్లు వినియోగించరాదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ కా ణిపాక ఉప ప్రధాన అర్చకుడు సెల్ ఫోన్ చాటింగ్ చేస్తూ స్వామివారికి చతుర్థి వ్రత పూజ చేయడం స్థానికంగా చర్చనీయ అంశమైంది. దేవస్థాన ఉన్నతాధికా రులు సిబ్బంది ఎవరు కూడా విధుల సమయంలో సెల్ ఫోన్లు వినియోగించ రాదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ స్థానికంగా దేవస్థానంలో పనిచేసే సి బ్బంది యతెచ్చగా సెల్ ఫోన్లు బహిరంగంగానే వినియోగిస్తున్నారు. దేవస్థా న ఉప అర్చక బాధ్యతలో ఉన్న ప్రధాన అర్చకుడు సైతం సెల్ ఫోన్ లో చా టిం గ్ చేస్తూనే స్వామివారికి చతుర్థి వ్రత పూజ చేయడం తో భక్తుల మనోభావాలు దెబ్బ తింటున్నాయి. మరోవైపు దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ కుటుంబ సమేతంగా స్వామి వారి సన్నిధిలో చతుర్థి వ్రతం ఆచరించేందు కు ఆదివారం విచ్చేయగా ఆయనకు పూజ చేస్తూనే ప్రధాన అర్చకుడు సెల్ ఫోన్ చాటింగ్ చేయడం భద్రత వైఫల్యానికి, ఉన్నత అధికారులు నిబద్ధతకు నిదర్శనంగా మారుతోంది. మరోవైపు కాణిపాక దేవస్థానంలోకి సెల్‌ఫోన్లు పూర్తిగా నిషేధించుకున్నామని చెప్పు కునే ఉన్నత అధికారులు తమకు అనుకూలంగా ఉన్నవారికి గర్భ గుడిలోకి సైతం సెల్‌ఫోన్లు తీసుకువెళ్లేందుకు అనుమతి స్తున్నారనేది అక్షర సత్యం. సాక్షాత్తు దేవాదాయ శాఖ కమిషనర్ ముందే కాణి పాక దేవస్థానంలో సెల్ ఫోన్లను విచ్చలవిడిగా వినియోగిస్తున్న సిబ్బందిపై అధికారులు చర్యలు ఏ మేర తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తాం




కర్నూలు, సెప్టెంబర్ 4, మనం న్యూస్ : సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరాటం ఉధతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ నారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న నిరుద్యోగం నిత్యవసర సరుకుల ధరలు పెట్రోల్ డీజిల్ ధరలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ చేపట్టిన సమరభేరి కార్యక్రమంలో భాగంగా కర్నూల్ మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు మండల నాయకులు రాఘవేంద్ర అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ నారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్పొరేట్ ప్రైవేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ సామాన్య ప్రజలపై పన్నుల బారాలు మోపుతున్నారు అన్నారు. రోజురోజుకు పెట్రోల్ డీజిలు వంటగ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఎక్కడి లేనీ నిరుద్యోగం మన దేశంలో పెరిగే స్థాయికి బిజెపి పాలన చేస్తున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు ఇచ్చి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు లేకుండా చేస్తున్నారు అన్నారు. రాష్ట ప్రభుత్వం కేంద్ర విధానాలను అమలు చేస్తూ రాష్ట ప్రజలను యువకులను మోసం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాల తీరు మార్చుకుని ప్రజలపై పన్నుల భారాలు తగ్గించాలని నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలని నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి హుస్సేన్ అయ్య మాట్లాడుతూ మండలంలో అనేక గ్రామాలకు రోడ్లు లేని పరిస్థితి ఉందని అన్నారు అనేక గ్రామాలు తాగునీటి సమస్య ఇబ్బందులు పడుతున్నాయని మరుగుదొడ్ల సమస్యతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంబేద్కర్ నగర్ పసుపల గొందిపర్ల గ్రామాలలో పేదలు గుడిసెలు వేసుకొని సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పట్టాలు ఇవ్వకుండా అభివద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. కర్నూల్ రైల్వే వ్యాగన్ వర్క్ షాపును పూర్తి చేసి స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని తాంద్రపాడు రాయలసీమ ఆలకాలిస్ పరిశ్రమలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని అలాగే మండలంలోని సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరాటాలు ఉదతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆంజనేయులు మత్యుంజయ శ్రీరాములు బీసన్న నరసింహ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయ కార్యదర్శులకు వినతిపత్రాలు

కర్నూలు,సెప్టెంబర్ 4,మనం న్యూస్ : సీపీఎం పార్టీ కేంద్ర,రాష్ట క మిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా కర్నూల్ నగరంలోని 19, 20 వార్డు లలోని 47, 48, 49, 50, 51, 52,53 సచివాలయాల వార్డు కార్యదర్శిల కు సిపిఎం పార్టీ వార్డు కమిటీల ఆధ్వర్యంలో పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్, కరెంటుచార్జీలు, ఇంటి పన్ను, తగ్గిం చాలని, చెత్త పన్ను రద్దు చేయాలని, యువతకు ఉపాధి అవకాశాలు క ల్పించాలని కోరుతూ సచివాలయకార్యదర్శులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. సిపిఎం పార్టీ వార్డు నాయకులు ఎస్.మాలిక్ భాషగారుఅధికా రులకుసమస్యలను వివరిస్తూ పెరిగిన నిత్యవసర వస్తువులధరలు, పెట్రో ల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి సామాన్య మధ్యతరగతి ప్రజ లు కొని తినలేని పరిస్థితుల్లో ఆర్థికంగా కొట్టుమిట్టాడుతున్నారు. కింటమ్ బియ్యం ధర గతంలో ఆరు నెలల కిందట 4,400/- ఉండగా ప్రస్తుతం కింటము 6000/- రూపాయలకు చేరుకుంది .ఈ ధరలను అదుపు చే యడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని అత్యవసర వస్తువుల ధరలుతగ్గించాలనిప్రభుత్వాన్నికోరుతున్నాం.కరెంటుచార్జీలనువిపరీతంగా



పెంచి వాడిన దానికంటే అదనంగా కరెంటు చార్జీలు వేస్తున్నారు. ఇంధన సర్చార్జీలు పేరుతో, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజల పైన వేల కోట్ల రూపాయలు భారాలు వేస్తున్నారు. ఇది చాలా దుర్మార్గమని సిపిఎం పార్టీగా వ్యతిరేకిస్తున్నాం. ఇంటి పన్నును అద్దె విలువ ఆధారంగా కాకుండా మా ర్కెట్ విలువ ఆధారంగా సంవత్సరానికి ఒకసారి 15% పన్ను పెంచే వి ధంగా చట్టం చేసి దీనికి తోడు చెత్త పన్ను కట్టాలని ప్రజలపీడించి పన్ను లు వసూలు చేస్తున్నారు. అధిక ధరలు, పన్నుల భారాలతో ప్రజలు ఉక్కి రి బిక్కిరి అవుతున్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, ప్రభు త్వ కాళీ పోస్టులన్నీ వెంటనే భర్తీ చేయాలి, ప్రజలను కష్టాల గురి చేయడ మేతప్పబీజెపి, వైయస్సార్,ప్రభుత్వాలుప్రజలయొక్కకష్టసుఖాలు గురించి పట్టించుకోవటం లేదు. కనక ప్రజల సమస్యలను పై అధికారుల దష్టికి, ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కషి చేయాలని వారు కోరారు. సచివాలయ అడ్మిన్లు మాట్లాడుతూ మీరు ఇచ్చిన అర్జీని ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కొరకు కషి చేస్తామని వారు హా మీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీవార్డునాయకులు ఎన్. శివకష్ణ ,నరసింహ,స్వాములు,రాజు, చాకలి మహేష్, మొదలగువా రు వారు పాల్గొన్నారు.

## మొగిలిగిలేశ్వర స్వామి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు



బంగారుపాళ్యం, సెప్టెంబర్ 4, మనం న్యూస్: స్వయముగా వె లిసియున్న శ్రీ ముగిలేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉద యం 7.30. గంట నుండి 9 గంటల వరకు సర్పదోష నివారణ పూజలను నిర్వహించినట్లు ఆలయ వంశపా ధర్మకర్త ఎంబి విజయ్ కుమార్ నాయనవారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆలయ అ ర్చకులు. దండుపాన్ని గురువులు. రెడ్డప్ప గురుకుల. అష్టేశ్వర్ గురు వులు. సోమేశ్వర గురుకుల వారి ఆధ్వర్యంలో ఆలయాల సుబ్రపరి చి ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు అభిషేకలు నిలిచారు. సోమవారం కాడముతో ఆలయంలో భక్తులు కిటకిటలా డింది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది మధు కుమారు పలువురు వారి ఆలయానికి వచ్చిన భక్తులకుపసుపు కుంకు మ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తు లు పాల్గొన్నారు.

## చంద్రగిరి ప్రభుత్వ బాలుర కళాశాలలో సరస్వతి విగ్రహ ప్రతిష్ట



చంద్రగిరి, సెప్టెంబర్ 4, మనం న్యూస్ : చంద్రగిరి ప్రభుత్వ బాలుర కళాశాల ఆవరణలో జ్ఞానం ప్రసాదించే చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవీ విగ్రహ ప్రతిష్ట అత్యంత వేడుకగా జరిగింది. సోమ వారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకం గా నిర్వహించిన హోమం, సరస్వతీ పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహ ఏర్పాటుకు సంకల్పించిన విగ్రహ నిర్మాణ దాత పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డిని మోహిత్ రెడ్డి అభినందించారు. కళాశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహం ప్రతిష్టించడం ఎంతో శుభ పరిణామం అన్నారు. సర్వ విద్యా స్వరూపాయా సాపల్య దేవీ సరస్వతి సంగీతం, సాహిత్యం, మేధస్సు, ప్రతిభ, స్మృతి, వ్యాఖ్యానం, బోధనా శక్తి, సందేహ నివారణ శక్తి తదితరులు సరస్వతీ రూపాలే అని వివరించారు. సరస్వతీ నమస్తుభ్యం. అంటూ ఆయన విద్యార్థులతో కలిసి స్తుతించారు. పాఠశాల ప్రధా నోపాధ్యాయులు విజయ, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహమ్మద్ ఖాన్‌కు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

మదనపల్లి, సెప్టెంబర్ 4, మనం న్యూస్: మదనపల్లె పట్టణా లలోని జడ్పీ ఉన్నత పాఠశాల లో ఇంగ్లీష్ టీచర్ గా పని చేస్తున్న పఠాన్ మహమ్మద్ ఖాన్ కు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవా ర్డు లభించింది. మంగళవారం జిల్లా కేంద్రం రాయచోటిలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో ఆయన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు. కాగా ఆయనకు అవార్డు రావడం పట్ల పలువురు ఉపాధ్యాయులు ఆయనను అభినం దించారు

# ప్రజలపై మోపుతున్న భారాలు విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా ధర్నా




కర్నూలు, సెప్టెంబర్ 04, మనం న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోపుతున్న బారాలకు వ్యతిరేకంగా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చాక నిత్యవసర వస్తువుల ధరలు వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెంచారని అదేవిధంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులకు మాట ఇచ్చి ఉన్న ఉద్యోగాలు తొలగించే పనులు నిమగ్నం అయ్యాడని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ ధరలు ఏ దేశంలో పెరుగనంతగా మనదేశంలో పెంచిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందని తెలియజేశారు. అంతర్జాతీయంగా క్రూడయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ అదే స్థాయిలో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాల్సింది పోయి మన దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకే విధంగా పెరుగుతున్నాయని దీనికి కారణం నరేంద్ర మోడీ విధానాలే తప్ప మరొకటి కాదని విమర్శించారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధ కాలంలో రష్యా నుండి అతి తక్కువ ధరకు కొనుగోలు చేసిన క్రూడ్ ఆయిల్ ఆదోని కంపెనీకి కట్టబెట్టారే తప్ప ప్రజలకు ఏమాత్రం మేలు చేయలేదని దుయ్యబట్టారు. విశాఖ ఉక్కును ఆనాడు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని అనేక ప్రాణాల బలిదానం గావించి పోరాటాల ద్వారా సాధించుకుంటే ఈనాడు నరేంద్ర మోడీ ఆంధ్ర ప్రజల పోరాట విలువలను తుంగలో తొక్కి కార్పొరేట్ శక్తులకు అమ్మకానికి పెట్టాడని, ఈ ఉక్కు పరిశ్రమను నిలబెట్టుకోవడానికి ఒక్క మాటైనా మాట్లాడని జగన్మోహన్ రెడ్డికి ఈ రాష్ట్ర ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ ఏ పార్టీలో అర్థం చేసుకోవాలని ప్రజలకు వివరించారు. జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా అయిన కడపలో బ్రాహ్మణి ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేసి సాధించలేని ఉత్తర కుమారుడు జగన్మోహన్ రెడ్డి అని చురకలాంటించారు. నరేంద్ర మోడీ ని వ్యతిరేకిస్తే అప్పులకు అనుమతి ఇవ్వడెమోనని భయంతో అదే విధంగా పాత కేసులు తిరగదు జైలుకు పంపుతాడని కేంద్ర ప్రభుత్వ విధానాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న దద్దమ్మ ముఖ్యమంత్రి ఎవడైనా ఉన్నాడు అంటే ఆయనే మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని గంటపదంగా చెప్పొచ్చన్నాడు. మనదేశంలో మణిపూర్ రాష్ట్రం రావణకాష్టంలా రగిలిపోతుంటే (రోమ్ నగరం తగలబడిపోతుంటే రాజు ఫీడెల్ వాయించుకుంటూ కూర్చున్నట్లు) విదేశీ పర్యటనలో మునిగితేలుతూ ఉండడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. నూతన విద్యా విధానం పేరుతో పాఠ్యాంశాలలో మూఢవిశ్వాసాలను చొప్పించేవిధంగా జ్యోతిష్య శాస్త్రాన్ని చేరుస్తున్నాడని దుయ్యబట్టాడు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రంగ సంస్థల్ని సర్వనాశనం చేశాడని అందుకే నరేంద్ర మోడీకి ఈ దేశాన్ని పరిపాలించే అర్హత ఒక్క క్షణం కూడా లేదని 2024 ఎన్నికల్లో నరేంద్ర మోడీని ఇంటికి సాగనంపుతారని హెచ్చరించారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి నిర్మల, సిపిఎం పార్టీ న్యూ సిటీ కార్యదర్శి టి రాముడు మాట్లాడుతూ ఈ దేశంలో చెత్త ముఖ్యమంత్రి ఎవడైనా ఉన్నాడు అంటే చెత్తపై పన్ను వేసిన చరిత్ర పుటల్లోకి ఎక్కిన ఘనత జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని అందుకే ఆయన చెత్త ముఖ్యమంత్రి అని విమర్శించారు. 2002 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు హయాంలో విద్యుత్ ఛార్జీలు పెంచితే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్బాగ్ దగ్గర పెద్ద పోరాటం నిర్వహిస్తే ఆ పోరాటంలో కలిసి వచ్చిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఉందని ఆ ఘనతను జగన్మోహన్ రెడ్డి పాదాలతో తుడిచివేసి కరెంటు చార్జీలు పెంచి వైయస్ రాజశేఖర్ రెడ్డికి అప్పకీర్తి తెచ్చిన తనయుడని చురకలాంటించారు. ఒకవైపున ధరల భారం, మరోవైపు పన్నుల భారం, ఇంకో వైపు విద్యుత్ భారం ఇన్ని ఇన్ని బారాలు ప్రజలపై మోపడం, కార్పొరేట్ శక్తులైన ఆదానీ అంబానీలకు సబ్సిడీల పేరుతో లక్షల కోట్లు దోచిపెట్టడం ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వం యొక్క ఘనత అని అందుకే 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డిని కేంద్రంలోని నరేంద్ర మోడీని చిత్తుచిత్తుగా ఓడించి అధిక బారాల భారీ నుండి నుండి బయటపడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ఎరిగినేని పుల్లారెడ్డి ,నగర నాయకులు ఎం నాగరాజు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అలివేలమ్మ, విజయ్ నగర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్దుల్లా, సాయిబాబా, సుధాకరప్ప, నరసిహులు, నగర కమిటీ సభ్యులు, మహ్మద్ రఫీ, హుశేన్ భాషా, ఉస్మాన్, మళ్లీ, కాజా, మాభాష,మైముద్, బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ వర్సిటీ పాలక మండలి ఏర్పాటు



కర్నూలు, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం పాలకమండలిని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి జె. శ్యామల రావు గారు జీఓ ఎంఎస్ నంబర్ 79 ను జారీ చేశారు.ఈ విషయం అందరికీ తెలిసిందే.పాలక మండలి సభ్యులుగా విద్యావేత్త ఉస్మానియా కళాశాల కరస్పాండెంట్ అజ్రా జావీద్ ,పారిశ్రామివేత్త ఎన్. నవీద్ పర్వేజ్ ,న్యాయవాది జి.ఎండీ.ఇబ్రహీంను నియమించినట్లు ఉర్దూ వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు తెలిపారు. వీరు మూడేళ్లపాటు పాలక మండలి సభ్యులుగా కొనసాగుతారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉస్మానియా కళాశాల కరస్పాండెంట్ అజ్రా జావీద్ , ఎమ్మెల్యే స్వగృహంలో కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ని,సీనియర్ లీడర్ మొయిజ్ ఖాన్ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,బొకేలతో సత్కరించారు. అలాగే తిరిగి కర్నూలు ఎమ్మెల్యేని సత్కరించి మిఠాయి తినిపించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.అజ్రా జావీద్ మాటాడుతూ ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం, సీఎం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్కి పేరుపేరునా కతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడూ సేవలు అందించేందుకు ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సామీఉద్దీన్, ఉస్మానియా కళాశాల లెక్చరర్లు, వైస్సార్సీపీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీల హక్కుల వేదిక ఏర్పాటుకు సిద్ధం



ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : అన్ని పార్టీల అతీతంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీల హక్కుల ఐక్యవేదిక ఉంటుందని ఐక్య వేదిక సంఘం నాయకులు కె.ఎండి.ఫరూక్,అడ్వేకేట్ జహీర్ అహ్మద్, మాజరుల హాక్, గుడికల్ దేవదాస్,ఖిబుల్లా సోహెల్, ఎరుకల ఈరన్న, వాల్మీకి నాయకులు మలన్న,మైనారిటీ నాయకులు పర్లాపల్లి నూర్ అహ్మద్, రెహమాన్, బాషా, మాల నాయకుడు మహాత్ములు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎస్సి,ఎస్టీ,బిసి,మైనార్టీల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు అమలు చేసినప్పటికీ ఇంకా ఆ వర్గాలలో పేదరికం పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఎస్సీ, ఎస్టీలే అత్యంత నిరుపేదరికం అనుభవిస్తున్నారని, వారి అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వాలు పని చేయాల్సి వుందన్నారు. రాజకీయాలకతీతంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎస్సి, ఎస్టీ వర్గాల అభివద్ధి, సంక్షేమం కోసం అందరం కలిసి ఆలోచించి విధానం రూపొందించుకోవాలని, దీనిని పకడ్బందీగా అమలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఆర్థిక వద్ధి రేటు దేశంలోనే అత్యధికంగా వుందని, ఈ ఫలితం రాష్ట్రంలో పేదరికం నిర్మూలన కోసం ఉపయోగపడాలన్నది తమ లక్ష్యమని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉండే ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీల కోసం ఒక ప్రణాళిక, సెమీ అర్బన్ లో ఉండే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల కోసం ఏం చేయాలి, గ్రామీణ ప్రాంతాల్లో వుండే వారికోసం ఎలాంటి వ్యూహం అనుసరించాలి. అనే విషయంపై ఆలోచించి మూడు ప్రాంతాల్లో నివసించే వారి జీవన స్థితిగతులు వేర్వేరుగా వుంటాయి కాబట్టి ఈ మూడు ప్రాంతాల వారి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి మన హక్కులను సాధించు కోవాలని కోరారు.

## ప్రజలపై భారాలేయడంలో పోటీ పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్



దేవనకొండ, సెప్టెంబర్ 04, మనం న్యూస్: దేశ ప్రజానీకంపై భారాలు వేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయని పేద ప్రజలను కొట్టి పెద్దలకు దోచిపెడదామనే సిద్ధాంతాన్ని ప్రభుత్వాలు పాటిస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా సిపిఎం నికరమైన పోరాటం చేస్తుందని ధరలు, బారాలు తగ్గించే వరకు పోరాడుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్ పేర్కొన్నారు.స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా కార్యక్రమాన్ని అశోక్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా గౌస్ దేశాయ్, బి వీర శేఖర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ధరలు అరికడతామని పేద ప్రజలపై భారాలు లేకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గిస్తామని అంతర్జాతీయ మార్కెట్ కనుగుణంగా చమురు ధరలు ఉంటాయని పేర్కొన్న బిజెపి అధికారం లో కి వచ్చిన తర్వాత ఇబ్బడి ముబ్బడిగా పేదలపై పెనుబారాలేస్తున్నాయని గత తొమ్మిది సంవత్సరాల కాలంలో పేదలపై విపరీతమైన భారాలు పడ్డాయని పేర్కొన్నారు తొమ్మిది సంవత్సరాల క్రితం ఉన్న రేట్లకి ఈ రోజున రేట్లకి వంద శాతానికి పైగా రేట్లు పెరిగాయని దీని ప్రజల గమనించాలని విజ్ఞప్తి చేశారు ఒకే దేశం ఒకే పన్ను పేరుతో జిఎస్టిని తీసుకురావడం ద్వారా చిన్న వ్యాపారస్తుల గొంతు నిలిమేశారని గ్రామీణ ప్రాంతాల వ్యాపారాన్ని కూడా కార్పొరేట్ అధిపతులు కట్టబెట్టారని పేర్కొన్నారు దేశ ప్రజలపై బారాల గురించి ఆలోచించుకోకుండా కులం, మతం పేరుతో దేశ ప్రజలను విడగొట్టి దుర్మార్గంగా పాలిస్తూ మరొకసారి అవకాశం కోసం బిజెపి ఆర్రులు చేస్తుందని విమర్శించారు ఏటా రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న ఉద్యోగాలను వదిలి మాట మరిచి ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా చిన్న వ్యాపారస్తులను బజారు పాలు చేస్తున్నారని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి అడుగులకు మడుగులొత్తుతు కార్పొరేట్ సేవలో తరిస్తుందని అన్ని రకాల సేవల్ని కార్పొట్లకు అప్పజెప్పిడం పేదలకు రైతులకు జీవనాధారంను ఉచిత విద్యుత్ పై కన్నేసి ఉచిత విద్యుత్ను రైతులకు దూరం చేయాలని చూస్తుందని విమర్శించారు తొమ్మిది గంటలు నాణ్యమైన విద్యుత్ ఇస్తామన్న మాటలు గాలి మాటలుగా మిగులుతున్నాయని గ్రామీణ ప్రాంతాల్లో గంటా, రెండు గంటలు కూడా నికరంగా కరెంటు ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు ధరలు, నిరుద్యోగం ప్రత్యేకించి కరెంటు చార్జీలు పేదలకు పెనుబారంగా మారాయని, ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని సిపిఎం పోరాటాలకు అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సూరి, యూసుఫ్, రాయుడు, రాముడు, మహేంద్ర, సుంకన్న కౌలుట్ల స్వామి ,ఓంకార్, లక్ష్మిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సుధాకర్, ఏలియా, లింగన్న, వీరేంద్ర ,రామాంజనేయులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరలు తగ్గించాలని ధర్నా



బేతంచేర్ల, సెప్టెంబర్ 04, మనం న్యూస్: కేంద్రంలోని మతోన్మాద మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఈశ్వరయ్యలు తెలిపారు పట్టణంలోని మండల తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం నాయకులు ధర్నా నిర్వహించారు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు జి.శోభారాణి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులువై ఎల్లయ్య, రైతు సంఘం మండల నాయకులు సుబ్బరాయుడులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం గద్దెనెక్కిన మొదలు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితులు ఇస్తూ పేద ప్రజలపై పన్ను బారాలు మోపుతుందన్నారు. ఈ విధానాలను వైఎస్ఆర్సిపి పార్టీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యతిరేకించకుండా మోడీకి భజన చేస్తూ ఆ విధానాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. 450 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధర 1200 రూపాయలకు పెరిగిందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు అంతులేకుండా పెరుగుతూనే ఉన్నాయని విద్యా వైద్యం కోసం వేల రూపాయలు ఖర్చు పెట్టవలసి రావడంతో ప్రజలు అప్పుల పాలై వడ్డీ కొరలో చిక్కుకుపోయి అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అన్నారు. నేడు యువత డిగ్రీ, పీజీలు చదివిన వారు ఉద్యోగాలు రాక కూలి పనులు చేస్తున్నారన్నారు. మోడీ 2014 ఎన్నికల సందర్భంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కారు. కానీ ఆచరణలో సంవత్సరానికి రెండు లక్షలు ఉద్యోగాలు కూడా కల్పించలేక పోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వామపక్షాల కషి వలనే సాధించుకున్నాం ఈ పథకాన్ని కూడా క్రమేపీ ఎత్తేయాలని చూస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి రాగానే ధరలు తగ్గిస్తానని విద్యుత్ చార్జీలను తగ్గిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రూ ఆఫ్ చార్జీలు, సర్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, ఫిక్స్ చార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ మొదలగు పేర్లతో రెట్టింపు బారని ప్రజలపై మోపుతున్నారని వారు విమర్శించారు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అధిక ధరలు తగ్గించి ప్రజలపై భారాలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం మండల తహసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సిపిఎం నాయకులు ఇవ్వడం జరిగింది. సిపిఎం నాయకులు ఎస్ కే భాష, రసీదు, సంజీవ నాయుడు, గుల్జార్బి, నాగలక్ష్మి, వెంకటలక్ష్మి, రహంతుల్లా, రాజబాబులు సిపిఎం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అను మంత్రాలయం మఠంలో మహా రథోత్సవం వేడుకలు



మంత్రాలయం, సెప్టెంబర్ 4 మనం న్యూస్) :మండల పరిధిలోని అను మంత్రాలయం (తుంగభద్ర గ్రామం) లో శ్రీ రాఘవేంద్ర స్వామి 352 వ సప్త ఆరాధన మెత్సవాలు సందర్భంగా, పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, సోమవారం మహా రథోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. అంతకు ముందు శ్రీ రాఘవేంద్ర స్వామి బందావనాన్నికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం తుంగభద్ర గ్రామంలోని శ్రీ మఠం చేరుకున్న పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులకు, మఠం మేనేజర్ కుర్ది నాగేష్ ఆచార్ ఘనంగా స్వాగతం పలికారు. పీఠాధిపతులు శ్రీ రాఘవేంద్ర స్వామి బందావనాన్నికి విశేష పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం మహా రథోత్సవంలో ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను ఆశీనులను చేసి మఠం ఆవరణంలో అశేష భక్తులు, గ్రామ ప్రజల మధ్య ఘనంగా ఊరేగించారు.

## కుక్కను తప్పించబోయి, ఆటో బోల్తా

- తొమ్మిది మందికి భక్తులకు గాయాలు




కోసిగి, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): మండల కేంద్రమైన కోసిగి శివారు ప్రాంతంలో ఉరుకుంద రోడ్డు నందు ఆటో బోల్తా పడి ఒకే కుటుంబానికి చెందిన 9మందికి గాయాలు అయ్యాయి . శ్రావణమాస మూడవ సోమవారం కావడంతో ఉరుకుంద ఈరన్న స్వామి దర్శించుకునేందుకు కోసిగి గ్రామం సిద్దప్ప పాళ్యం వీధికి చెందిన ఈరన్న కుటుంబసభ్యులు 10 మంది స్థానికంగా ఉన్న ఒక ఆటోను బాడుగకు మాట్లాడుకుని కోసిగి నుండి ఉరుకుంద కు బయలు దేరారు. అయితే కొంతదూరం వెళ్ళాక ఆటోకు కుక్కలు అడ్డం రావడంతో కుక్కలను తప్పించ బోయి పక్కనే ఉన్న కల్వర్టు కు ఆటో ఢీ కొట్టి బోల్తా పడింది.ఇందులో 9 మందికి గాయాలు కాగా ముగ్గురికి తీవ్ర గాయాలు కావడం జరిగింది.ఇందులో వీరేశ్ అనే వ్యక్తి కాలు విరిగిపోగా, ఈరన్న తలకు మరో మహిళకు గాయాలు అయినట్లు తెలిసింది. వెంటనే మూడు అంబులెన్స్ లలో కోసిగి అస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి ఆదోని ఆసుపత్రికి తరలించారు.

## గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాజన్నదొరపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీ ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప



కర్నూలు,సెప్టెంబర్ 4,మనం న్యూస్ : రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర నిజాయితీ పరుడని ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప తెలిపారు . నీతి నిజాయితీలకు మారుపేరుగా గిరిజన ప్రజల మన్ననలు పొందుతున్న రాజన్న దొరపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించబోమని స్పష్టం చేసారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో అనునిత్యం గిరిజనాభివద్ధికి పరితపిస్తూ, గిరిజనులను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివద్ధి చేయాలని తపిస్తున్న రాజన్న దొరపై స్థాయికి మించి అవాకులు చెవాకులు మాట్లాడితే తీవ్రపరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం గిరిజనాభివద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రంలో గిరిజనాభివద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా ముందుకు తీసుకుపోవడంలో కీలకపాత్ర పోషిస్తున్న రాజన్న దొరను నైతికంగా దెబ్బ తీయాలన్న కుట్ర పూరితమైన ఆలోచనలతోనే టీడీపీ నేతలు ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. టీడీపీ నేతలకు నీతి నిజాయితీ ఉంటే రూ.118 కోట్లు రుపాయలు దిగమింగి ఐటీ అధికారులకు దొరికిన గజదొంగ చంద్రబాబు నాయుడు అవినీతిని గురించి సమాధానం చెప్పాలని నిలదీసారు.

## రైతు సంఘం రాష్ట్ర నాయకుడు టి.రామకృష్ణకు ఘన నివాళి



కర్నూలు,సెప్టెంబర్ 4,మనం న్యూస్ : రైతు సంఘం రాష్ట్ర నాయకుడు టి.రామకృష్ణ వర్ధంతి కార్యక్రమం నగరంలోని స్థానిక కార్మిక కర్షక భవన్లో జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో మొదటటి రామకష్ణ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఏపీ రైతు సంఘం కర్నూలు ప్రధాన కార్యదర్శి జి రామకష్ణ మాట్లాడుతూ టీ రామకష్ణ ఏడవ వర్ధంతి సందర్భంగా ఆయన రైతులకు చేసినటువంటి సేవలను కొనియాడారు. జిల్లాలో రైతు ఉద్యమం కోసం మంచి కషి చేశాడని ప్రధానంగా పట్టు రైతులు, సీడు రైతుల కోసం అహర్నిశలు పనిచేశాడని ఆయన గుర్తు చేశారు. ఆత్మకూర్ తాలూకా పాములపాడు మండలం లింగాలలో జన్మించిన టి రామకష్ణ తన చిన్నతనం నుండే వామపక్ష రాజకీయాల వైపు మళ్లీ దోపిడీ సమాజానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశాడని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర స్థాయిలో రైతు వాణి పత్రిక కోసం, సహాయ కార్యదర్శిగా కూడా పనిచేసే రైతులకు తన సేవలు అందించాడన్నారు. దోపిడీ లేనటువంటి సమాజం రావాలని కోరుకున్న వాడు రామకష్ణ అని, అలాంటి సమాజం కోసం రైతు సంఘం కార్యకర్తలందరూ పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు జి ఆంజనేయులు, రైతు సంఘం కర్నూలు మండల కార్యదర్శి మత్యుంజయ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హుస్సేనయ్య, వి.వెంకటేశ్వర్లు, సిఐటి యునాయకులు మధు, ఎల్లగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్జే రత్నాకర్ జన్మదిన వేడుకలు

- గజమాలతో సత్కరించిన సామకోటి ఆదినారాయణ



గోరంట్ల, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో సోమవారం శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ 53వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా రత్నాకర్ జన్మదినాన్ని పురస్కరించుకుని రత్నాకర్ నివాసం వద్ద పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, అధికారులు అనధికారులు అభిమానులు ప్రజలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేయించిన భారీ గజమాలను క్రేన్ సహాయంతో సత్కరించి ఘనంగా సన్మానిస్తూ, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ. రత్నాకర్ పలకరింపు ఓ ప్రేమానురాగంతో ఉంటుందని, ఆయన చిరునవ్వు ఓ ధైర్యంగా, కరువు జిల్లాకు భరోసాను నింపిన కారుణామయుడు రత్నాకరని, జనహదయనేత, ప్రజా సేవకుడు ఎల్లవేళలా ప్రజల కోసం పరితపించే సేవమూర్తి, నిస్వార్థం సేవకుడు, మంచి తనానికి నిలువుటద్దం రత్నా కర్ అని, స్నేహస్వాభావి, సమజాశ్రేయస్సు కోసం అహర్నిశలు పరితపించే ప్రేమికుడని సేవేమార్గం ప్రేమే లక్ష్యంతో ఎంతో మందికి సహాయ సహకారాలు అందించిన సేవా మూర్తి అని, అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే భావంతో ముందుకుసాగుతున్న మెన్నతమైన మాతమూర్తి రత్నాకర్ అని కొనియాడారు. శ్రీ భగవాన్ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులు మీపై ఎల్ల వేళలా ఉండాలని మనసారా కోరుకుంట్టున్నానని మరొక్కసారి హదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని సామకోటి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బేకరీ నాయుడు, కేశాని ఆదినారాయణ, మాదినేనిమురళి, రాజు, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు శుద్ధీకరణ కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి



బళ్ళారి, సెప్టెంబర్ 04, మనం ప్రతినిధి : రాష్ట్ర యువజన సేవా క్రీడా విభాగం, ఎస్టి సంక్షేమ శాఖ మంత్రి బి నాగేంద్ర బళ్లారి సమీపంలో సంగనకల్లు గ్రామం వద్ద తాగునీరు ప్యూరిఫైయర్ చేసే కేంద్రాన్ని సందర్శించి పరిశీలన జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరానికి ఇది సరఫరా చేసే తాగునీరు పరిశుభ్రతతో కూడి ఉండేందుకు అవసరమయ్యే అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మీరు స్టార్ట్ చేసే కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచాలని, తాగునీరు సరఫరా చేసే సమయంలో ఒకటికి రెండుసార్లు పరిశీలన జరిపి మీరు సరఫరా చేయాలన్నారు. కలుషిత నీరు తాగునీటిలో కలవకుండా ఉండేందుకు అవసరమయ్యే అన్ని చర్యలు పాటించాలి అన్నారు. ఈ సందర్బంగా కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రశాంత్ కుమార్ మిశ్రా, సిటీ కమిషనర్, జి ఖలీల్ సాబ్, తాగునీటి సరఫరా కేంద్రం ఇంజినీర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## కూలిన బ్రిడ్జి వెంటనే నిర్మించాలి : సిపిఎం

- హెచ్ఎల్సి కాలువ మీద కూలిపోయిన బ్రిడ్జి
- ఇదేనా మీరు రైతులకు ఇచ్చే భరోసా
- పొలాల్లోకి వెళ్ళేందుకు రాస్తా లేక ఇబ్బందులు పడుతున్న రైతులు
- నియోజకవర్గ నాయకులారా ఒక్కసారి ఇటువైపు చూడండి



బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : మండల కేంద్రంలోని సంజీవపురం గ్రామంలో రైతులు పొలాల్లోకి వెళ్లే బ్రిడ్జి కూలిపోవడంతో నానా అవస్థలకు గురి అవుతున్న పట్టించుకునే నాయకులే కరువయ్యారని సిపిఎం నాయకులు విమర్శిస్తున్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే అధికార పార్టీ నేతలకు సంజీవపురం గ్రామంలో రైతుల పడుతున్న కష్టాలు మరి కనిపించడం లేదా లేక వినిపించడం లేదా, ఎన్నికల సమయంలో రైతే రాజు రైతు లేకపోతే దేశం లేదు అంటూ రైతే దేశానికి వెన్నుముక ఇలాంటి ఉపన్యాసాలు దంచి కొట్టడమే గాని రైతుల పడుతున్న కష్టాలు గానీ ఇబ్బందులు గాని ఎవరికి పట్టవా? నియోజకవర్గం నాయకులారా సంజీవ పురం గ్రామంలో రైతులు పొలాల్లోకి వెళ్లడానికి దారి లేక ఎంత ఇబ్బంది పడుతున్నారో ఒక్కసారి వచ్చి చూడండి బ్రిడ్జి నిర్మాణం కోసం అవసరమైనంత నిధులు మంజూరు చేసేలా చూసి రైతులను ఆదుకోండి పొలాల్లోకి వెళ్లాలంటే కాలువలో నుంచే వెళ్లే పరిస్థితి నుండి రైతులను తప్పించండి ఇప్పటికైనా మీ మనసు కరగకుంటే సిపిఎం ఆధ్వర్యంలో రైతన్నలకు బాసటగా ఆందోళనలో చేపట్టాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

# ప్రభుత్వ వైద్య సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- సీఎం జగన్ నాయకత్వంలో వైద్యరంగానికి పెద్దపీట
- ముఖ్యమంత్రి చొరవతో ఇప్పటికే సర్వజనాస్పత్రి విస్తరణ పనులు
- మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడమే మా లక్ష్యం
- అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ
- సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి వద్ద క్రిటికల్ కేర్ సెంటర్‌కు శంకుస్థాపన
- 8 నెలల్లో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- సేవలను ప్రజలు వినియోగించుకోవాలి : ఎంపీ రంగయ్య





అనంతపురం, సెప్టెంబర్ 04. మనం న్యూస్: ప్రభుత్వ సర్వజనాస్పత్రి, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో అందుతున్న వైద్య సేవలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. సోమవారం నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వద్ద 50 పడకల సామర్థ్యంతో రూ.23.75 కోట్ల నిధులతో క్రిటికల్ కేర్ సెంటర్‌కు ఎంపీ రంగయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ మహమ్మద్ వసీంతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ పేదవాడికి జబ్బు చేస్తే ముందుగా చూసేది ప్రభుత్వ ఆస్పత్రుల వైపేనని. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రత్యేక చొరవ వల్ల ఇప్పటికే నాడు-నేడు కార్యక్రమం కింద రూ.300కోట్లతో సర్వజనాస్పత్రి విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. ఇందుకోసం ఆర్అండ్‌బి, ఇరిగేషన్‌కు సంబంధించి స్థలాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఇక్కడ ఏడు రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, 500కు పైగా మేజర్, మైనర్ ఆపరేషన్లు నిర్వహించినట్లు చెప్పారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రితోపాటు సర్వజనాస్పత్రిలో మెరుగైన వైద్య సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. గతంలో వైద్య చికిత్సల కోసం కర్నూలు, బెంగళూరు, హైదరాబాద్ వెళ్లే పరిస్థితి ఉండేదని, కానీ ఇక్కడ కూడా క్రిటికల్ కేసులకు చికిత్స అందుతోందన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. తాజాగా శంకుస్థాపన చేసిన క్రిటికల్ కేర్ సెంటర్‌ను ఎనిమిది నెలల్లో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతపురం ఎంపీ రంగయ్య మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం అందుకోవాలంటే లక్షలు ఖర్చు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. కానీ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో నేడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ వైద్యం అందుతోందని చెప్పారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలోని సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు, ఇతర వైద్యులతో సమావేశమయ్యారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం వద్దని ఎమ్మెల్యే అనంత సూచించారు. ఎలాంటి సమస్య ఉన్నా తన దష్టికి తీసుకురావాలని, అందరూ సమిష్టిగా పని చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, అకడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రమణ్యం, అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సౌజన్య కుమార్, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ మహబూబ్, డీఈ శ్రీనివాసులు నాయుడు, నర్సింగ్ సూపరింటెండెంట్ మంజు, గ్రేడ్-2 నర్సింగ్ సూపరింటెండెంట్ రజని, కార్పొరేటర్ సంపంగి రామాంజినేయులు, వైసీపీ మహిళా విభాగం నగర అధ్యక్షురాలు కష్ణవేణి పాల్గొన్నారు.

# రైతాంగాన్ని నట్టేట ముంచిన వైసిపి

- సిపిఎం పోతులయ్య



రాప్తాడు, సెప్టెంబరు 04, మనం న్యూస్ : పంట నష్టపరి హారాన్ని అందించి రైతులను వెంటనే ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోతులయ్య తెలియజేశారు. సోమవారం రాప్తాడు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం తాహసిల్దార్ లక్ష్మీనరసింహులుకు రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగాన్ని నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్ట పరిహారం ఇన్సూరెన్స్‌లు అరా. కొరా అందించి చేతులు దులుపుకుంది అని అన్నారు. డ్రిప్ 90% సబ్సిడీ ఇవ్వడంలో విఫలమైంది. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో విఫలమైంది. ఇలా చెప్పుకుంటూ పోతే వైసిపి ప్రభుత్వం అ. దికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్క మండలంలో కూడా 100 మంది రైతులు బాగుపడిన దాఖలాలు లేవన్నారు. రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యారు అనడంలో సందేహం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంటలు సాగుచేసి ఎండిపోయిన రైతులకు కనీసం ఎకరాకు రూ.50,000 ఇవ్వాలి. విత్తనం వేయలేని రైతులకు ఎకరాకు రూ.30,000 ఇవ్వాలి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రస్తుతం అమలవుతున్న 100 రోజుల పనిని రెండు వందల రోజులకు పెంచాలి. వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ ఇవ్వాలి. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి. స్మార్ట్ మీటర్లను రైతుల మోటార్లకు బిగించరాదు. సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి. రూ .400కే గ్యాస్ ఇవ్వాలి. సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలి. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి. పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించాలి.ప్రజాపంపిణీ ద్వారా కందిపప్పు, నూనె, ఇతర సరఫరా పునరుద్ధరించాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేస్తోందన్నారు. లేనిపక్షంలో రైతులు ప్రజలు వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి గాండ్లపర్తి పోతలయ్య సుబ్బారెడ్డి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు స్పందనకు 85 ఫిర్యాదులు

- విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయం చేస్తాం
- జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి




నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04. మనం న్యూస్: నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి 85 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ గారు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావతం కాకుండా చూడాలని, స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు.



### ఫిర్యాదులలో కొన్ని

ఉమ్మడి కుటుంబంకు సంబంధించి 1.35 ఎకరాల భూమి ఉంది. నేను కూలి పనుల నిమిత్తం బెంగళూరుకు వలస వెళ్లి తిరిగి వచ్చేసరికి నా రెండవ కుమారుడుపూల. లక్ష్మన్న మాకు తెలియకుండా మొత్తం భూమిని అమ్మి ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకో అని మమ్మల్ని చంపుతానని నా కుమారుడు పూల. లక్ష్మన్న బెదిరిస్తున్నాడని మరియు అన్యాయంగా కొనిన నల్లగట్ల భాస్కర్ రెడ్డి పైన, అమ్మిన పూల లక్ష్మన్న పైన చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయండని బత్తులూరు గ్రామానికి చెందిన పూల. సుబ్బమ్మ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. కాంట్రాక్ట్ పద్ధతిలో రెవెన్యూ విభాగంలో, వెటర్నరీ విభాగంలో, హెల్త్ విభాగంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి దాదాపు 5 మంది నుండి పది లక్షల రూపాయలు తీసుకుని కర్నూలుకు చెందిన మూర్తి మోసం చేసి నాడని మాకు న్యాయం చేయండి అని అబిలం కు చెందిన సునీత జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. డోన్ టౌన్‌కు చెందిన పవన్, కమలేష్,చంపత్ లాల్ అనువ్యక్తులకు 05 లక్షలు అప్పుగా ఇచ్చాను. కొద్ది రోజులు వడ్డీ బాగానే ఇచ్చారు. తర్వాత డబ్బులు అడుగగా అక్కడినుండి పారిపొయ్యారు. తర్వాత వారు వచ్చి మీ అప్పుకు బదులుగా మీ షాపులో పనిచేసి అప్పు కడతామనగా మేము నమ్మి షాపులోని స్టాక్ అప్పజెప్పగా వారు దానితో పారిపొయ్యారని నాకు న్యాయం చేయండి అని డోన్ పట్టణానికి చెందిన నాజీమ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. నంద్యాల జిల్లా ప్రజలకు తెలియజేయడం ఏమనగా పోలీస్ స్పందన ఫిర్యాదుల గురించి సమాచారం తెలుసుకోవడానికి, మరియు సెంట్రల్ కంప్లైంట్ సెల్ గురించిన సమాచారం తెలుసుకొనుటకు శాంతిభద్రతలకు సంబంధించిన విషయాల కొరకు నంద్యాల జిల్లా ఎస్పీని సంప్రదించాలి లేదా మాట్లాడాలి అనుకున్న ఫిర్యాదుదారులు 9154987020 నంబర్‌కు ఫోన్ చేసి గాని లేదా మీ యొక్క సమస్యలకు సంబంధించిన ధ్రువపత్రమును వాట్సాప్ ద్వారా గాని తెలియజేయవచ్చును. దూర ప్రాంతాలనుండి వచ్చువారు వ్యయప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయానికి రాకుండా ఈ సదుపాయం ఉపయోగించుకోవాలని మీ యొక్క సమస్యలకు సంబంధించిన ధ్రువపత్రమును వాట్సాప్ ద్వారా గాని తెలియజేయాలని వాటిపై ప్రత్యక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు. నంద్యాల జిల్లా ఎస్పీ స్పందకు వచ్చిన ఫిర్యాదిదారులకు ఓంకారం దేవస్థానం వారిచే భోజన వసతి ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు నంద్యాల డిఎస్పీ మహేశ్వర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ జె. వి సంతోష్ , ఎస్ఐ హరినాద్ రెడ్డి పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకుల రేట్లు తగ్గించాలని సీపీఎం డిమాండ్




పత్తికొండ, సెప్టెంబర్ 04. మనం న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ పెంచిన విద్యుత్,నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, నిరుద్యోగాన్ని నిర్మూలిం చాలని,సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పత్తికొండ మండల కేంద్రంలోని తసిల్దార్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ ప్రసాదుకు సమర్పిం చారు ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రంగారెడ్డి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దస్తగిరి,వెంకటే శ్వర రెడ్డి, సురేంద్ర,గోపాల్, సిద్దయ్య గౌడ్, నాయకులు పెద్ద కాశి, రాముడు, అప్పన్న, నడిపి మాణిక్యం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తొలగించిన ఓటర్ల జాబితా పునః పరిశీలన ప్రక్రియ పక్కాగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు



పెనుకొండ, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : తొలగించిన ఓటర్ల జాబితా పునః పరిశీలన ప్రక్రియ పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్‌హూ పి.అరుణ్ బాబు అధికారులకు సూచించారు. జనవరి 6 2022 నుంచి ఆగస్టు 31 2023 వరకు తొలగించిన ఓటర్ల జాబితా పునః పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్‌హూపి. అరుణ్ బాబు సోమవారం మధ్యాహ్నంహూ పెనుకొండ మండలంలోని వెంకటరెడ్డిపల్లి పోలింగ్ స్టేషన్ నంబర్ 167, 168, కొండంపల్లి పోలింగ్ స్టేషన్ నంబర్ 187 నందు గల సుగాలి అనిత బాయ్, చౌలి బాయ్ ఇళ్లను జిల్లా కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. బిఎల్‌వోలు మీ ఇంటిని సందర్శించారా లేదా నూతన ఓటర్లను గుర్తించారా లేదా అని వాకబ్ చేశారా అని కలెక్టర్ అడిగారు. వారు సంతప్తికరంగా సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కె.కార్తిక్, స్పెషల్ ఆఫీసర్ పద్మమ్మ, తహశీల్దార్ స్వర్ణలత, మున్సిపల్ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ హనుమంతు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ గణేష్ కుమార్ పాల్గొన్నారు.

## బళ్లారిలో నేడు ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ చేయనున్న మాజీ సీఎం చంద్రబాబు

బళ్ళారి, సెప్టెంబర్ 4, మనం ప్రతినిధి : విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, నందమూరి తారక రామారావు (ఎన్.టి.ఆర్) విగ్రహావిష్కరణ నేడు మంగళవారం నగరంలోని కమ్మభవన్ ఎదుట ఆంధ్రప్రదేశ్ మాజీ, ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా జరుగుతుందని కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడు ముండ్లూరి, అను కుమార్ తెలిపారు. ఏపీలోని తెనాలి పట్టణంలో 7 అడుగుల విగ్రహాన్ని, బంగారు వన్నెతో రూపొందించిన ఈ విగ్రహాన్ని చంద్రబాబు నాయుడు ఆవిష్కరిస్తారని తెలిపారు. ఉదయం హైదరాబాద్ నుంచి విమాన మార్గాన త్వరగా సమీపంలోని జిందాల్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారని, అక్కడి నుండి రోడ్డుమీద వాహనాల్లో బాలాజీ క్యాంపు చేరుకొని అక్కడ నూతనంగా రూపొందించిన శివ దేవస్థానాన్ని ప్రారంభిస్తారు అన్నారు. అనంతరం బళ్ళారి నగరం చేరుకొని కమ్మ భవనం ఎదుట ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేస్తారన్నారు. కార్యక్రమా రాష్ట్ర మంత్రి బి నాగేంద్ర, బళ్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డితో పాటు, ప్రముఖులు, కమ్మ సమాజం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా యువ నాయకులు నేతత్వంలో బైక్ ర్యాలీ కార్యక్రమం కూడా జరుగుతుందని వివరించారు.

## స్పందన అర్జీదారులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అన్నదానం



నంద్యాల ప్రతినిధి, సెప్టెంబరు 04. మనం న్యూస్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారము స్పందన అర్జీదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నరు. అందులో భాగంగా సోమవారం. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్నిజడ్పీ సీఈవో సుబ్బారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రభుత్వ ఆస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ ప్రసాద్ రావు, ఏపీడి ఏసుదాసు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై 200 మంది స్పందన అర్జీదారులకు అన్నం పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి సిసిడిస్టిక్ కోఆర్డినేటర్ విజయకుమార్, రెడ్ క్రాస్ డిఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

